క్లుప్తంగా

కట్టుదిట్టంగా ఎన్నికల నియమావళి అమలు

• ఎంసీసీ నిర్వహణ అధికారి అమృతరాజ్



మాట్లాడుతున్న ఎంసీసీ అమలు పర్యవేక్షణ అధికారి అమృతరాజ్

ఉరవకొండ: సాధారణ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఎంసీసీ పర్యవేక్షణ అధికారి అమృతరాజ్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంల వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని మండల అధికారులు ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ఎన్నికల కమిషన్ నుంచి చర్యలు తప్పవని హెచ్చరించారు. 24 గంటల్లో గ్రామపంచాయతీలు, సచివాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు, జెండాలు, పోస్టర్లు, స్టిక్కర్లు ఇతర క్యాలెండర్లు తొలగించాలన్నారు. ముఖ్యంగా ప్రధాన కూడళ్లల్లోని హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు తొలగించడమే కాకుండా, విగ్రహాలకు ముసుగులు వేయాలన్నారు. ప్రైవేట్ వ్యక్తుల స్థలాల్లో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన రాజకీయ ప్రకటనల ఫ్లెక్సీలు 48 గంటల్లో తొలగించాల్సి ఉంటుందన్నారు.

ఎన్నికల నియమావళి అమలు చేయాలి

వజ్రకరూరు: గ్రామాల్లోనూ ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలని తహసీల్దార్ మహమ్మద్ రఫీ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో క్లెయిమ్‌ల పరిష్కారం, ఎన్నికల నియమావళి అమలు, హోం ఓటింగ్ తదితర అంశాలపైన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం ఎంఈఓ ఎర్రిస్వామి హోం ఓటింగ్ విధానంపై వివరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు మంజుల, రాంబాబు, కీర్తి, పోతన్న, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

అధికారులు సక్రమంగా పనిచేయాలి



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ రాణీసుస్మిత

కళ్యాణదుర్గం రూరల్: ఎలక్షన్ కోడ్ సమయంలో అధికారులు సక్రమంగా పని చేయాలని రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డీఓ రాణీ సుస్మిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో నియోజకవర్గ తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రభుత్వ కార్యాలయాల నుంచి పంపాల్సిన డైలీ నివేదికలు, ఇతర ఫైల్స్ సక్రమంగా పంపాలన్నారు. అధికారులు విధులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వీఆర్‌ఏ మృతి



ధనుంజయ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న డీటీ కృష్ణ, రెవెన్యూ సిబ్బంది

బ్రహ్మసముద్రం: మండలంలోని చెలిమేపల్లి వీఆర్‌ఏ తలారి ధనుంజయ (43) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ, వీర్వోలు లక్ష్మన్న, వేణు, నాగరాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు మృతుడికి నివాళులర్పించారు. దహన సంస్కారాల కోసం రెవెన్యూ సిబ్బంది రూ.10 వేలు అందించారు.

జరుట్ల ఆలయ హుండీ కానుకల లెక్కింపు

వజ్రకరూరు: మండలంలోని జరుట్లరాంపురంలోని రామలింగేశ్వరస్వామి ఆలయ హుండీ కానుకలను సోమవారం లెక్కించారు. ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అధికారులు, గ్రామస్తుల సమక్షంలో హుండీ కానుకలను లెక్కించగా, రూ. 2,85,582 ఆదాయం వచ్చినట్లు ఈఓ అంగదాల కృష్ణయ్య తెలిపారు. 2023 మార్చి 28 నుంచి 2024 మార్చి18 వరకు 12 నెలలకాలానికి కానుకల రూపంలో ఆదాయం వచ్చిందన్నారు. పెన్నహోబిళం ఆలయ ఈఓ విజయ్‌కుమార్, గ్రామస్థులు రామాంజినేయులు, మల్లికార్జున, సురేంద్ర, శివ, రాము, ఆలయ గుమస్తా లాలేష్, అర్చకులు పాల్గొన్నారు.

నాయకుడిని కాదు.. ప్రజా సేవకుడిని





కళ్యాణదుర్గం: ప్రచారంలో భాగంగా కొబ్బరి బోండాం కొడుతున్న, ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య. కంబదూరులో నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న రంగయ్య

• ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం రూరల్: నేను నాయకుడిని కాదు.. ప్రజా సేవకుడిని.. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ఓటర్లను కోరారు. సోమవారం పట్టణంలోని 9 వార్డులో ఆయన పర్యటించారు. వార్డు కౌన్సిలర్ ప్రభావతి, స్థానిక ప్రజలు ఎంపీకి స్వాగతం పలికారు. అనంతరం ఆయన జగనన్న ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేశారు. స్థానికులతో మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలంటే..మరోసారి జగనన్నను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, శెట్టూరు జెడ్పీటీసీ మంజునాథ్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ అబ్జల్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, తిరుమల వెంటేశులు, సుధీర్, కిరీటి, ప్రకాష్ రెడ్డి, గోళ్ల సూరి, రేవన్న, టైలర్ శీన, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

కంబదూరు: నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే తలారి రంగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చందన శివాజీ ఓటర్లను కోరారు. సోమవారం ఆమె మండలంలోని రాళ్లఅనంతపురంలో ఎన్నికల ప్రచారం చేశారు. కంబదూరు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రంగయ్యకు మద్దతుగా జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చిదంబరరెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటస్వామి గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు పాశం నాగరంగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి శేషానందరెడ్డి, నాయకులు పడిగలప్ప, రామాంజనేయులు, రాధాకృష్ణగౌడ్, మాజీ సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి ప్రచారం చేశారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి..
ప్రజా పాలనకు పట్టం కట్టండి

శెట్టూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి.. ప్రజా పాలనకు పట్టం కట్టండి అని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం నాగరంగస్వామి యాదవ్ ఓటర్లను కోరారు. సోమవారం మండలంలోని లక్ష్మంపల్లిలో ఇంటింటా ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీనీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడే తలారి రంగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శేషారెడ్డి, పెద్దవడుగూరు జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చితంబరరెడ్డి, ఈడిగా కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటస్వామి, నాయకులు పడిగెలప్ప, రామాంజనేయులు, మహేష్, రాధాకృష్ణ గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రతి బూత్‌లోనూ మెజార్టీ పెరగాలి

కంబదూరు: త్వరలో జరగనున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రతి బూత్‌లోనూ మెజార్టీ పెరగాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ తలారి రంగయ్య నాయకులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ఈసప్ప తోటలో పంచాయతీలోని నాయకులు, కార్యకర్తలతో బూత్‌ల వారీగా ఆయన సమీక్షించారు. గతంలో మీ బూత్‌లో ఎంత మెజార్టీ వచ్చింది? ఇప్పుడు ఎంత మెజార్టీ ఇస్తారు? అని నాయకులు, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. గతంలో వచ్చిన మెజార్టీ కన్నా ఈసారి అత్యధికంగా మెజార్టీ ఇచ్చి జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, నాయకులు తిమ్మరాయుడు, చందన శివాజీ, ఎంపీటీసీలు మీసేవ కుమార్, మల్లేష్, మల్లురి వెంకటేశులు, నారప్ప, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, మైనార్టీ నాయకులు ఆలీ, మహబూబ్‌సాబ్, విల్సన్, రాజు, వెంకటప్ప, లోకేష్, కిరణ్, క్రాంతి, బేల్దారి హనుమంతరాయుడు, శివప్రసాద్, మల్లి,వడ్డే నాగు, తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట..

గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ తలారి రంగయ్య అన్నారు. నాయీ బ్రాహ్మణులకు ఐదేళ్లలో జరిగిన లబ్ధిని వివరిస్తూ నాయీ బ్రాహ్మణులు కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లనూరు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



రాళ్లనంతపురంలో ప్రచారం చేస్తున్న చందన శివాజీ, తదితరులు



లక్ష్మంపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం నాగ రంగస్వామి

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



'జగనన్న రుణం తీర్చుకుందాం' పోస్టర్లు విడుదల చేస్తున్న మెట్టు, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు

• ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: పేదల తలరాత మార్చేలా విశ్వసనీయత, విలువలు, సిద్ధాంతాలతో పాలన అందిస్తున్న జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని 18వ వార్డులో కౌన్సిలర్ ఐనాపురం మంజునాథ, పట్టణ కన్వీనర్లు అరవా శివప్ప, శ్రీనివాసరెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి మెట్టు గోవిందరెడ్డి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు.

ఫ్యాన్ గుర్తుపై రెండు సార్లు ఓటేయండి..

త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపైన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు వేసే రెండు ఓట్లతో జగనన్న నేతృత్వంలో అద్భుత పాలన వస్తుందని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పోరాళ్ల శివకుమార్, వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్, కౌన్సిలర్లు బండి అజయ్, ప్రతాప్, కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ రఘురాం, వార్డు ఇన్‌చార్జ్‌లు నిజాముద్దీన్, బుజ్జి, పైతోట రఘు తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట

రాయదుర్గం: నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లనూరు ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షుడు కణేకల్లు హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడురామలింగ ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణుల సంఘం మెట్టును కలిసి సన్మానించింది. ఈసందర్భంగా 'జగనన్న రుణం తీర్చుకుందాం' పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం మెట్టు మాట్లాడారు. సమాజంలో నాయీ బ్రాహ్మణుల విలువ పెంచేలా సీఎం జగన్ చిత్తశుద్ధితో పనిచేశారన్నారు. చంద్రబాబులా తోకలు కత్తిరిస్తానంటూ తక్కువ చేసి మాట్లాడే నైజం జగన్‌ది కాదన్నారు. బీసీల్లో వెనుకబడిన నాయీబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకున్నారన్నారు. అనంతరం కుల సంఘం నాయకులు మాట్లాడారు.నాయీ బ్రాహ్మణులు జగన్ వెంటే నడుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, నాయకుడు పోరాళ్ల శివా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జ్‌లు నిజామ్, రామాంజనేయులు, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు మల్లికార్జున, నాగబూషణ, మల్లికార్జున పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం తథ్యం

రాయదుర్గం(డి హీరేహాళ్): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారని, త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం తథ్యమని వైఎస్సార్‌సీపీ యువనాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి అన్నారు. సోమవారం డీహీరేహాళ్ మండలంలోని ఎం. హనుమాపురంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వన్నూర్‌స్వామి, సర్పంచ్ కృష్ణవేణి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, బోర్‌వెల్ హంపారెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, బీసీసెల్ అధ్యక్షుడు చంద్ర, ఆలయ మాజీ ధర్మకర్త మురడి పద్మనాభరెడ్డి, సర్పంచులు సుదర్శనరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున, కల్యం నాగరాజు, పెద్ద అంజనేయ, పరమేష్, ఎంపీటీసీ సంజీవ్‌కుమార్, శివలింగ, ఎర్రిస్వామి, నాయకులు శివరామిరెడ్డి, ఈశ్వరరెడ్డి, వెంకటేశ్‌రెడ్డి, భీమరెడ్డి, సురేష్‌యాదవ్, సందీప్‌గౌడ, తొండె వెంకటేశులు, మహేష్, ప్రకాష్‌రెడ్డి, హనుమతరెడ్డి, ఆనంద, తిమ్మారెడ్డి, శిద్దారెడ్డి, భీమరెడ్డి, అంజిరెడ్డి, బోయ ఆంజనేయ, రాముడు, హనుమంత, ముక్కన్న, రుద్రప్ప, రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

రాయదుర్గం టౌన్ /కణేకల్లు /గుమ్మఘట్ట/ కళ్యాణదుర్గం రూరల్/శెట్టూరు/బొమ్మనహాళ్/బ్రహ్మసముద్రం/ఉరవకొండ/విడపనకల్లు/బెలుగుప్ప/ కూడేరు: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాలోని అన్ని మండలాల్లోనూ సోమవారం పదోతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. రాయదుర్గంలో మొత్తం ఆరు కేంద్రాల్లో మొదటిరోజు 1,642 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 135 మంది గైర్హాజరయ్యారు. కణేకల్లు మండలంలో నాలుగు కేంద్రాల్లో తొలిరోజు తెలుగు పరీక్షకు 1,075 మంది విద్యార్థులకు గాను 956 మంది పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ లక్ష్మన్న తెలిపారు. గుమ్మఘట్ట మండల వ్యాప్తంగా మొత్తం 763 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉంది. మొదటి రోజు 683 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ -1 నాగమణి, ఎంఈఓ -2 రామచంద్ర తెలిపారు.

• బొమ్మనహాళ్ మండలంలో పదో తరగత పబ్లిక్ పరీక్షలు సోమవారం సజావుగా ప్రారంభమయ్యాయి. బొమ్మనహాళ్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రతిభ ఇంగ్లిష్ మీడియం పాఠశాల, ఉద్దేహాళ్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు. మొదటి రోజు 1,053 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 956 మంది పరీక్ష రాశారు. 97 మంది గైర్హారయ్యారని ఎంఈఓ మల్లికార్జున తెలిపారు.

• కళ్యాణదుర్గం మండలం, అర్బన్ పరిధిలోని మొత్తం 1,384 విద్యార్థులకు గాను, 1,195 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. బ్రహ్మసముద్రంలో మొదటి రోజు 367 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 361 మంది విద్యార్థులు హాజరయ్యారు. శెట్టూరు మండలంలో రెండు కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలు నిర్వహించారు. 422 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, మొదటి రోజు 376 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు.

• ఉరవకొండ నియోజకవర్గంలో సోమవారం మొదటి రోజు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఉరవకొండ మండల వ్యాప్తంగా ఐదు పరీక్షా కేంద్రాల్లో 1,351 మంది పరీక్షలు రాయాలి ఉండగా, 135 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలకు 1,216 మంది హాజరైనట్లు ఎంఈఓ ఈశ్వరప్ప తెలిపారు. కూడేరు మండలంలో 323 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 29 మంది గైర్హాజరయ్యారు. కేజీబీవీలో 188 మంది పరీక్ష రాయాల్సి ఉండగా, 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు. విడపనకల్లులో మూడు సెంటర్లలో 747 మంది పదో తరగతి పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా, 623 మంది మాత్రమే తెలుగు పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ మల్లికార్జున తెలిపారు. బెళుగుప్ప మండల కేంద్రంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో సోమవారం మొదటి రోజు 537 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 58 మంది గైర్హాజరయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు.



రాధాకృష్ణ మున్సిపల్ హైస్కూల్ సెంటర్‌లో పరీక్ష రాస్తున్న టెన్త్ విద్యార్థులు



ఉరవకొండ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయండి



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు

రాయదుర్గం రూరల్: ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కార్యకర్తలను కోరారు. సోమవారం మండలంలోని బొమ్మక్కపల్లి గ్రామంలో ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన కార్యకర్తలతో మెట్టు గోవిందరెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైఎస్ జగన్ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగించారన్నారు. జగనన్నపాలనలో అన్ని వర్గాల వారికీ ప్రతి ఇంటికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు వర్తించాయన్నారు. టీడీపీ హయాంలో సంక్షేమ పథకాలు పార్టీ కండువా కప్పుకోవాల్సి వచ్చేదని, లేదంటే ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు, జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే అందేవన్నారు. జగనన్న నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఆ పరిస్థితి లేదన్నారు. ఎలాంటి లంచాలకు తావు లేకుండా, ఎవరి ప్రమేయం లేకుండా, అర్హతే ప్రామాణికంగా అందుతున్నాయన్నారు. మంచి చేసిన జగనన్నను గెలిపిస్తే.. మీ ఇంటి ముంగిటకే పథకాలు చేరుతాయన్నారు. ఈ రెండు నెలలు ప్రతి కార్యకర్తా జగన్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి శక్తివంచన లేకుండా శ్రమించాలన్నారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, రేకులకుంట శివారెడ్డి, బోర్‌వెల్ నాగిరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి, శ్యాంసుందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, తిప్పారెడ్డి, రమేష్ , బాబు, జనార్ధన, రామాంజనేయులు, బోయ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థిక సాయం అందజేత

విడపనకల్లు: మండలంలోని మల్లాపురంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయిన హరిజన లింగన్నకు ఎంపీపీ కరణం పుష్పావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు కరణం భీంరెడ్డి సోమవారం రూ.15వేల ఆర్థికసాయం అందించారు. కలెక్టర్ ద్వారా బాధిత కుటుంబాన్ని ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి అన్నట్లు ఎంపీపీ తెలిపారు. కార్య క్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి వెంకటేశులు, షన్ముఖగౌడు, శంకర్‌గౌడు, డిష్ వెంకటేశులు, హంపయ్య, వన్నారెడ్డి, ఉమాశంకర్, కావలి వెంకటేశులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ఉపాధి పనులు

వజ్రకరూరు: మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఉపాధి హామీ పనులు కల్పిస్తున్నట్లు ఏపీఓ లక్ష్మీకాంతబాయి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఉపాధిహామీ కార్యాలయంలో ఏపీఓ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో రోజూ 1,015 మంది కూలీలకు పనులు కల్పించనున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 559 కుటుంబాలకు 100 రోజుల పని దినాలు కల్పించినట్లు తెలిపారు.

పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలి

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో వివిధ పార్టీల రాజకీయ నాయకుల చిత్రపటాలు,పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని ఎంపీడీఓ గౌరీదేవి సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి ఎన్నికల కోడ్ అమలులో కొచ్చిందన్నారు. రాజకీయ పార్టీల నేతల విగ్రహాలకు ముసుగులు వేయాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

వాహనాల వేలం రేపు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని సెబ్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడిన 25 ద్విచక్ర వాహనాలు, నాలుగు కార్లను బుధవారం వేలం వేస్తున్నట్లు సెబ్ సీఐ వెంకట్ ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలిచిన వారు రూ.1000 డిపాజిట్ చేయాలన్నారు.

అన్నదానం ప్రారంభం



అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం రూరల్: మండలంలోని 74 ఉడేగోళంలో వెలిసిన మద్దానేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆర్టీ కాంతారెడ్డి, మిత్రబృందం సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ బసవరాజు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, మురడి ఆనంద్ రెడ్డి, కొంతానపల్లి తిప్పారెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటరెడ్డి, ప్రసాద్, హనుమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌తో పుణ్యఫలం



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

రాయదుర్గంటౌన్: రంజాన్ మాసంలో దీక్షాపరులకు ఇఫ్తార్ ఇవ్వడం పుణ్యఫలమని మక్కా మసీదు ఇమామ్ ముఫ్తీ నూర్ మహమ్మద్ అన్నారు. ఓబుళాచారి రోడ్డులోని మక్కా మసీదులో సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందు జరిగింది. కాలనీకి చెందిన కొందరు ముస్లిం యువకుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఉపవాస దీక్ష విరమించి, మగ్‌రిబ్ నమాజ్ అనంతరం ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగు

బ్రహ్మసముద్రం : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకొచ్చింది. దీంతో మండలంలోని రాజకీయ పార్టీల నేతల విగ్రహాలకు ముసుగులు వేశారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో అన్ని చోట్లా రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, జెండాలను రెవెన్యూ సిబ్బంది తొలగింపజేశారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సబ్ ట్రెజరీ అధికారి

ఉరవకొండ: ఉరవకొండ పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో పాదచారులు, వాహనచోదకులకు ఉచితంగా మజ్జిగ చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఉరవకొండ సబ్ ట్రెజరీ అధికారి నాగేంద్రబాబు ప్రారంభించారు. విశ్రాంత ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు కిష్టప్ప, నాయకులు నారాయణ, వీరన్న, లింగన్న, నబీరసూల్, హలీమా తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సూర్య సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. రోజూ సోమ, గురువారాల్లో మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సూర్య సేవా సమితి అధ్యక్షుడు మల్లికార్జున, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శిగా గుప్తా

కళ్యాణదుర్గం రూరల్: రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శిగా ఎన్‌పీఆర్ గుప్తా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యను ఎన్‌పీఆర్ గుప్త కృతజ్ఞతలు తెలియజేసి, అనంతరం సన్మానించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బొమ్మనహాళ్: రోడ్డు ప్రమాదంలో గాయపడి బళ్లారి విమ్స్‌లో చికిత్స పొందుతూ ఉదయ్ అనే వ్యక్తి మృతిచెందాడు. బొమ్మనహాళ్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన మేరకు.. కణేకల్లు మండలం అంబాపురానికి చెందిన గురుమూర్తి, బీహార్‌కు చెందిన ఉదయ్ అనే వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, బొమ్మనహాళ్ సమీపంలో అదుపుతప్పి కిందపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఉదయ్ బళ్లారి విమ్స్‌లో ఆదివారం రాత్రి మృతి చెందాడు. జిందాల్‌సావ్ కర్మాగారంలో పనిచేస్తున్న ఉదయ్‌కు భార్య పునీతదేవి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి బావమరిది రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండాలి

కణేకల్లు: ఎన్నికల ప్రచారానికి వలంటీర్లు దూరంగా ఉండాలని తహసీల్దార్ ఇందిరారాణి, ఎంపీడీఓ గూడెన్న తెలిపారు. సోమవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వలంటీర్లతో అధికారులు సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీలు నిర్వహించనున్న సమావేశాలు, ప్రచారాలకు వెళ్లొద్దని సూచించారు. ఎక్కడైనా రాజకీయ పార్టీల తరఫున ఫ్లెక్సీలు కట్టడం , కరపత్రాలు పంచడం చేయరాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.